జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 21 మార్చి 2026 పేజీలు : 14







2 లో..

మైనార్టీల కోసం ప్రభుత్వం మోకా.. రంజాన్ తోఫా..!

# పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం....

త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తాం

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**చిట్యాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి)** : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటి ద్వారా గృహవసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం గుండ్రాంపల్లి, పెదకాపర్తి గ్రామాలలో పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కుని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తో కలిసి ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పేదలకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను చేయించివారి ఇంటి కలను ...మిగతా 2లో

## ఇక్కత్ చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

మహిళా సంఘాలు ఆధునిక పోకడలను అందిపుచ్చుకోవాలి

సమస్యల పరిష్కారానికి కలెక్టర్ తక్షణ ఆదేశం



వార్త 2లో

## చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు

**చిట్యాల మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):** చిట్యాల మున్సిపాలిటీలో వేసవికాలం దృష్టిలో పెట్టుకొని రిక్షా సంఘం అధ్యక్షుడు చిరుమర్తి బిక్షం, కర్రే లింగ స్వామి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన లక్ష్మీ సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రతి ఒక్కరు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని, తమ దాహాన్ని తీర్చుకోవాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ సరైన భద్రత పాటిస్తూ, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కౌన్సిలర్ కుక్కల లతా రాజేష్, నాయకులు పాటి నర్సిరెడ్డి, పోకల అశోక్, బొబ్బిలి రామిరెడ్డి, సిలివేరు శేఖర్, రంజిత్ బెన్యా, శీను తదితరులు పాల్గొన్నారు.





## స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఎలక్టోరల్ రోల్ తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

2

## ఎమ్మెల్యే వేముల ప్రభుత్వ విప్ నియామకం పట్ల హర్షం

**చిట్యాల మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నకిరేకల్ శాసన సభ్యులు లు వేముల వీరేశం కు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విఫ్ ఉగాది పర్వదినాన గురువారం నాడు ప్రభుత్వ గెజిట్ విడుదల చేయడంతో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఆనందోత్సవాలలో మునిగిపోయారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కు విఫ్ గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు కాటం సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కు ప్రభుత్వ విప్ రావడంతో నియోజకవర్గానికి జిల్లాకు మంచి ప్రాధాన్యం లభిస్తుంది అభివృద్ధి కార్యక్రమంలో ముందు వరుసలో నియోజకవర్గ నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# మైనార్టీల కోసం ప్రభుత్వం మోకా.. రంజాన్ తోఫా..!

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ,మార్చి 20, ( ప్రజాజ్యోతి ):

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ సోదరులకు అందిస్తున్న రంజాన్ తోఫా కానుకలను శుక్రవారం స్థానిక ఈద్గా వద్ద మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ముస్లిం సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరులు, కుటుంబ సభ్యులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,గుడిపాటి నవీన్,కౌన్సిలర్లు జావిద్, ఎండి హమీదుద్దీన్ (మొయిజ్), ఫారూఖ్,సలీం, నాయకులు అయుబ్, అబ్దుల్లా, ఇమ్రాన్, అజహార్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కత్ చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

మహిళా సంఘాలు ఆధునిక పోకడలను అందిపుచ్చుకోవాలి

సమస్యల పరిష్కారానికి కలెక్టర్ తక్షణ ఆదేశం

చౌటుప్పల్, మార్చి 20 ( ప్రజా జ్యోతి ): ఇక్కత్ చేనేత ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శు క్రవారం చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామంలో మహిళా ఇక్కత్ హస్తకళా పరస్పర సహకార సంఘాన్ని ఆయన సందర్శించారు. ారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత షెడ్ సరిపోవడం లేదని, అదనపు వసతులు అవసరమని, నీటి సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మహిళలు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అదనపు షెడ్ నిర్మాణంతో పాటు అవసరమైన సౌకర్యాలపై అంచనాలు సిద్ధం చేసి తక్షణ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోచంపల్లి, కొయ్యలగూడెం ఇక్కత్ ఉత్పత్తులకు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని చెప్పారు. ఆ కీర్తిని మరింత విస్తరించేలా మహిళా సొసైటీలు కృషి చేయాలని సూచించారు. ఆధునిక డిజైన్లు, ఆన్‌లైన్ మార్కెటింగ్ పద్ధతులను అవలంబించాలని, ప్రింటింగ్ వస్త్రాలు మరియు అసలైన చేనేత ఉత్పత్తుల మధ్య తేడాలను వినియోగదారులకు వివరించాలని తెలిపారు. సొసైటీకి ప్రత్యేక లోగో, లేబుల్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, దీంతో ఉత్పత్తులకు బ్రాండ్ విలువ పెరుగుతుందని అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ప్రత్యేక స్టాల్ కేటాయింపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, చేనేత శాఖాధికారి బలరాం రెడ్డి, ఎంపీడీఓ సందీప్, ఎంపీఓ నరసింహారావు, స్థానిక సర్పంచులు కైరంకొండ స్వప్న, గంజి వనజ, సొసైటీ అధ్యక్షురాలు లత పాల్గొన్నారు



# స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఎలక్ట్రోరల్ రోల్ తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్)

తప్పులు లేకుండా పూర్తి చేయాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

ఉదయాదిత్య భవన్ లో ఏఈ ఆర్వోలు, తహసిల్దారులు, ఏ ఎల్ ఎం టి లతో సమీక్ష





నల్గొండ మార్చి 20(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) తప్పులు లేకుండా పూర్తి చేయాలి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఎలాంటి తప్పులు లేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో ఏఈ ఆర్వోలు, తహసిల్దారులు, ఏ ఎల్ ఎం టి ల తో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని, అన్ని వివరాలను క్రమ పద్ధతిలో డేటా ఎంట్రీ చేసి సమయానికి పబ్లిష్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎన్యుమరేషన్ ప్లాన్లు రూపొందించి, చనిపోయినవారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు, షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తొలగించాల్సిందిగా సూచించారు. ఈ వివరాలను పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. అదనంగా, స్వచ్ఛమైన మరియు ఖచ్చితమైన ఎలక్ట్రోరల్ రోల్ (ఓటర్ల జాబితా) తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొత్త కార్యక్రమం కాదని, స్వాతంత్ర్యం తర్వాత ఇప్పటివరకు 8 సార్లు నిర్వహించబడిందని, ప్రస్తుతం తొమ్మిదో సారి జరుగుతోందని వివరించారు. గతంలో 2002లో ఈ ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితాను సవరించి, నిర్ణీత తేదీ వరకు ఉన్న ఓటర్ల పేర్లతో కొత్త ఫోటోలతో కూడిన జాబితాను ప్రచురిస్తారని, అయితే సమగ్ర కార్యక్రమంలో 2002 ఓటర్ల జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సర్ లో ఓటరుగా నమోదు కావడానికి భారతీయ పౌరుడై ఉండాలని, 18 సంవత్సరాలు పూర్తై ఉండాలని, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకుగాను బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించామని, కుటుంబాల వారీగా ఫోటో మ్యాపింగ్ చేసి ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేయాలని తెలిపారు. మల్టీపుల్, డూప్లికేట్, చనిపోయిన మరియు షిఫ్టింగ్ ఓటర్ల పేర్లను తప్పనిసరిగా తొలగించాలని ఆదేశించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటరుగా నమోదు అయితే వెంటనే వాటిని తొలగించుకోవాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 77 శాతం పూర్తైందని, మిగతా పనిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఉద్యోగస్తులు ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. ఓటర్ జాబితాలో ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలని, బిఎల్ఓలు, సూపర్వైజర్లు జాగ్రత్తగా పని చేయాలని సూచించారు. ఎక్కడైనా బిఎల్ఓ పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల డి టి విజయ్, ఎఈఆర్వోలు, తహసిల్దార్లు, ఏ ఎమ్ ఎల్ టి. హాజరయ్యారు.

# పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం....

త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తాం

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

నిజం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గానికి తొలి విడతన 3,500 ఇండ్లు మంజూరు కాగా, అందులో 300కి పైగా ఇళ్లను ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. గుండ్రంపల్లి, పెదకాపర్తి గ్రామాల్లో సామూహిక గృహప్రవేశాలు నిర్వహించడం ఆనందదాయకమని, రాష్ట్రంలో తొలి విడత నాలుగు లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో రెండో విడత ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలో పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా కలెక్టర్ సహకారంతో అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల్లో ఇల్లు లేని ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమకు అందించిన ఇందిరమ్మ ఇళ్లతో తమ సొంత ఇంటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలో 6,409 ఇందిరమ్మ గృహా ప్రవేశా లు నిర్వహించాలని లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఉగాది రోజు నుండి వచ్చే రెండు, మూడు రోజుల్లో 2281 గృహప్రవేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలోనే 348 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి,జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, తహసిల్దార్ విజయ, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, హౌసింగ్ డిఇ అబ్దుల్ వాజిద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పాటి నర్సిరెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రీతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోనీ ఆంజనేయులు గౌడ్, గుండెబోయిన సైదులు, సర్పంచులు లక్ష్మీ ప్రసన్న నరసింహ గౌడ్, ఆవుల సుందర్, కట్ట ఆశయ్య, నాయకులు బి విజేయి,అంతటి నరసింహ గౌడ్, వెల్మెట్ ఉపసర్పంచ్ అంతటి సత్తయ్య గౌడ్, చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కార్యదర్శిలు కృష్ణయ్య, గౌతం రెడ్డి, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# యువ షూటర్ పవన్ కుమార్‌కు ఉగాది ప్రతిభా పురస్కారం



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో త్రివేణి సాహితీ సంఘం, కెవిటి స్పోర్ట్స్ క్లబ్, కల్పనా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 28వ ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామానికి చెందిన మాస్టర్ తప్పెట పవన్ కుమార్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు 2026 మార్చి 19న ఉగాది సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం ముఖ్య అతిథిగా పాల్గొని పవన్ కుమార్‌కు పురస్కారంతో సత్కరించి అవార్డు అందజేశారు. అలాగే అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, ప్రొఫెసర్ తూర్పు మల్లారెడ్డి, ప్రొఫెసర్ తడక యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మేధావులు పట్నం కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు టీవీ బహుకరణ




**ఆలేరు మార్చి 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మేము సైతం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం డిజిటల్ విద్యను అందించడం కొరకు టీవీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్ కుమార్, సభ్యులు దూసరి మురళీధర్, భీమ గాని రమేష్, పాండు ప్రకాష్ రెడ్డి క్రాంతి నాయక్ రాజిరెడ్డి గ్రామ సర్పంచ్ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు అండగా మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ

**కోదాడ టౌన్, మార్చి20 (ప్రజా జ్యోతి):**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చేయూతనిచ్చింది. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ నేహా నాజ్, సొసైటీ అధ్యక్షులు అహ్మద్ మౌలానా నాద్వి కలిసి 100 మందికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సొసైటీ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగ్దాద్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో మరోసారి బీసీలకు మొండిచేయి

## – బిసి నాయకుడు పోగుల సైదులు గౌడ్

**మిర్యాలగూడ, మార్చి 20,( ప్రజాజ్యోతి ):**




రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు అందడం లేదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ విమర్శించారు.శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ఆధిపత్య కులాల పార్టీల్లో బీసీ నాయకులు ఈ అంకెల వెనుక ఉన్న అసమానతలను ప్రశ్నించలేకపోవడం దారుణం అన్నారు. వెనుకబడినతరగతులకు కేటాయింపులు 12,511 కోట్లు అయినా 3.85 శాతం మాత్రమే అని బిసిలు గమనించాల న్నారు.బడ్జెట్ కేటాయిం పులో పెరుగుదలకు గొంతెత్తవలసిన అవసరం ఉందన్నారు.గత బడ్జెట్ల తో పోలిస్తే ఈసారి బీసీ సంక్షేమానికి నిధులు పెంచినట్లు ప్రభుత్వం పేర్కొంది. అయినప్పటి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావలసిన వాటా దక్కలేదన్నారు. బడ్జెట్లో బీసీలకు మరోసారి మొండి చేయి చూపించారన్నారు.బీసీ సబ్ ప్లాన్ ఊసే లేదని, బీసీలకు ఏడాదికి 20వేల కోట్లు లేనే లేవు ఇది ముమ్మాటికి బీసీ వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎమ్మెల్సీలు ఈ విషయం పై ప్రభుత్వాన్ని అడగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టుగా బీసీ సబ్ ప్లాన్,సంవత్సరానికి 20 వేల కోట్లు ఎక్కడ పెట్టారో రేవంత్ రెడ్డి చెప్పాలనీ డిమాండ్ చేశారు.

# వైభవంగా రామ హరే శ్రీరామ హరే సాంగ్ ఆవిష్కరణ

**కోదాడ టౌన్,మార్చి20 (ప్రజా జ్యోతి):**

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ద్వారకుంట గ్రామానికి చెందిన కొక్కు సురేష్ రచనలో రూపొందిన రామ హరే శ్రీరామ హరే భక్తి పాటను శుక్రవారం గ్రామంలోని రామాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఎన్ఎస్వీ (ఎన్ ఎస్ వి) యూట్యూబ్ ఛానల్ వేదికగా మున్సిపల్ కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్ దేవాలయ చైర్మన్ రంగనాయకమ్మ గ్రామ పెద్దలు కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



భక్తిభావాన్ని చాటే ఇలాంటి పాటలు యువతలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని కొనియాడారు. గ్రామానికి చెందిన కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. సురేష్ రానున్న రోజుల్లో మరిన్ని ప్రజలను చైతన్య పరిచే పాటలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్టర్ రాజేష్, శ్రీరాం భద్రయ్య, ముంద్రా అప్పారావు, బండ్ల యాదయ్య, గద్దల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, వెంకటరామయ్య, పత్తిపాక శ్రీను, కన్న రామకృష్ణ,శివయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా వేణుగోపాలస్వామి హుండీ లెక్కింపు నిర్వహణ

**హుండీ ఆదాయం 3 లక్షల 42 వేల 550 రూపాయలు**



నాంపల్లి, మార్చి,20(ప్రజా జ్యోతి): శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి దేవాలయం హుండీ లెక్కింపు నాంపల్లి పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ సమక్షంలో దేవాలయంలో శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో పారదర్శకంగా, విజయవంతంగా జరిగింది. హుండీ ఆదాయం 3 లక్షల 42 వేల 550 రూపాయలు భక్తులు సమర్పించిన కానుకలుగా లెక్క తేలింది. మార్చి 29 ఆదివారం దేవాలయం అభివృద్ధి, నిత్య పూజా కార్యక్రమాలు, నిత్య ఆరాధన, ధూపదీప నైవేద్యం, దేవాలయ అర్చకులకు సంబంధించిన జీవన భృతి తదితర అంశాలను గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు నాంపల్లి పట్టణ ప్రముఖులు, పెద్దలు, యువత, మహిళలు, వివిధ చేతి వృత్తుల పనివారలు, కుల సంఘాల పెద్దలు, అఖిలపక్షాల నాయకులు, పాత్రికేయులు, తప్పనిసరిగా నిర్ణీత సమయానికి నిర్ణీత ప్రదేశానికి చేరుకోవాలని సర్పంచ్ గ్రామ పెద్దల సమక్షంలో విజ్ఞప్తి చేశారు. దేవాలయాలకు సర్పంచ్ ఆధ్వర్యంలో నూతన కమిటీల ఏర్పాటు, తదితర అంశాలు జరుగును.

# ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు

నార్కట్ పల్లి, మార్చి 20 ( ప్రజా జ్యోతి): పాత బకాయిల జీతాలు వెంటనే విడుదల చేయాలని, కనీసం 18 వేల రూపాయలు చెల్లించాలని ఆశ వర్కర్లు నల్గొండ మంత్రి క్యాంపు ఆఫీస్ ముట్టడికి వెళ్తుంటే శుక్రవారం తెల్లవారుజామున నార్కట్పల్లి పోలీసులు ముందస్తుగా ఆశ వర్కర్లను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు రూపాయలు 18000 /– ఫిక్స్ వేతనం వెంటనే అమలు చేయాలని, అలాగే ఆశ వర్కర్లకు భద్రత కల్పించి పర్మిట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశ వర్కర్లను అన్ని సమస్యల పరిష్కారానికి ఎన్ హెచ్ ఎం కింద నిధులు కేటాయించాలని, ఆశ వర్కర్ల పై తిరుగుతున్న పనివారం తగ్గించి, వాళ్లకు అప్పజెప్పాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రయోజనాలను ఆశ వర్కర్లకు కూడా వర్తింపచేయాలని, గర్భిణీలు, శిశు సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశ వర్కర్లకు ప్రత్యేక గౌరవ వేతనం అందజేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోచింతపల్లి బయన్న, ఎస్సై. పందిరి విష్ణు, శివ విజయలక్ష్మి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో ఉచిత మెగా వైద్య శిబిరం.. పేదలకు కార్పొరేట్ వైద్యం

## కోదాడలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కోదాడ టౌన్, మార్చి20 ( ప్రజా జ్యోతి):**

కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని పబ్లిక్ క్లబ్ నందు శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని







నిర్వహించారు. స్వర్గీయ పైడిమర్రి జానకి గారి జ్ఞాపకార్థం, నిర్వాహకులు కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ యశోద హాస్పిటల్ (మలక్ పేట) సౌజన్యంతో ఈ శిబిరన్ని ఏర్పాటు చేశారు.సుమారు 4,000 రూపాయల విలువైన ఈ సి జిమరియు 2 డి ఈ సి హెచ్ ఓ పరీక్షలను రోగులకు ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజీ, డయాబెటిక్ మరియు ఆర్థో స్క్రీనింగ్ విభాగాలకు చెందిన నిపుణులు 500 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా పైడిమర్రి సత్తిబాబు మాట్లాడుతూ, సామాన్యులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ ప్రవీణ, రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు సుధాకర్, పైడిమర్రి వెంకటనారాయణ, వ్యవస్థాపకులు గాదంశెట్టి శ్రీను, పైడిమర్రి నారాయణరావు, కొత్తూరు శ్రీనివాసరావు, మేళ్లచెరువు కిషోర్, ఇమ్మడి రమేష్, శంకర్ రావు,హనుమంతరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 'గద్దర్ అవార్డ్స్ 2025'లో 'యూనిటీ' డాక్యుమెంటరీకి అగ్ర గౌరవం



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్‌లో నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో "యూనిటీ– దీ మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్" డాక్యుమెంటరీ ఉత్తమ చిత్రంగా నిలిచింది. భూదాన్ పోచంపల్లికి చెందిన దర్శకుడు విజయ్ కుమార్ బడుగు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆవిష్కరించిన ఈ చిత్రంలో మధు ప్రధాన పాత్ర పోషించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అవార్డును అందజేశారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 'యూనిటీ', ఇప్పుడు రాష్ట్ర స్థాయిలోనూ ప్రశంసలు అందుకుంటోంది.

## పోచంపల్లిలో రైతుల కోసం యాంత్రిక పరికరాల మహోత్సవం


భూదాన్ పోచంపల్లి, మార్చ్ 20 (ప్రజాజ్యోతి)

వ్యవసాయ యాంత్రికరణ పథకంలోని 2వ విడత కింద భూదాన్ పోచంపల్లి మండలంలో రైతులకు ఆధునిక యాంత్రిక పరికరాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5 రోటివేటర్లు మరియు 3 గడ్డి కట్టే స్ట్రా బైలర్లు రైతులకూ అందజేయబడ్డాయి.

పోచంపల్లి మండలంలోని వరి విస్తీర్ణం సుమారు 29,000 ఎకరాలు ఉంది. గడ్డి కట్టే యంత్రాలు రైతుల పనిని సులభతరం చేస్తాయి మరియు సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సేల్ అధ్యక్షుడు యాదిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీరాం మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లాస్వామి, దేవరాయ కుమార్, పెద్దలావులపల్లి సర్పంచ్ మోటే బాలక్రిష్ణ, జూలూరు ఉప సర్పంచ్ దాసరి నర్సింహ, డైరెక్టర్ మద్ది అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోటం కరుణాకర్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఏ. శైలజ, విస్తరణ అధికారులు స్వప్న, నరేష్, ప్రియాంక, క్రాంతి, పవిత్రన్, రాజేష్, స్వేత, లబ్ధిదారులు మరియు రైతులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విప్ ఐలయ్యను కలిసిన భాస్కర్



**ఆలేరు మార్చి 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్ శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను వారి నివాసంలో మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్చం అందజేసే ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపితానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉగాది పంచాంగం అందజేత



**ఆలేరు మార్చి 20 ప్రజా జ్యోతి**

శ్రీ పరభావ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన, సీనియర్ పాత్రికేయుడు, టీయూడబ్ల్యూజే యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా సాక్షి పత్రికా స్టాపర్ యంబ నరసింహులు దంపతులకు గురువారం వారి నివాసంలో ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు వారిని శాలువాతో సత్కరించి, పార్వతీ పరమేశ్వరుల లక్ష రుద్రాక్ష పూజలోని, ఐదు రుద్రాక్షలతో పాటు, నూతన పంచాంగాన్ని అందజేసి, శ్రీ పరభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జిందేశా మదర్ బాబా ఉత్సవాలు

**ఆలేరు మార్చి 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో దర్గా నిర్వాహకులు బి బాబా ఆధ్వర్యంలో జిందేశా మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ



ఉత్సవాలకు ఆలేరు సిఐ యాలాద్రి హాజరై గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సంక్షిప్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసయ్య, గ్రామస్తులు సత్య రాజయ్య, సీత శ్రీహరి, గోవర్ధన్, సారయ్య, సురేష్, నవీన్, ఉప్పలయ్య, మధు , మహిళలు, భక్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# పండుగపూట పస్తులే...?

**-ఆశ కార్యకర్తల ఆవేదన**

**-విధులు బహిష్కరించి నిరసన**

**-రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్**

నిడమానూరు,మార్చి 20(ప్రజాజ్యోతి): రెండు నెలలుగా వేతనాలు అందడం లేదనే మనోవేదనతో జిల్లాలోని ఆశ కార్యకర్తలు సోమవారం నుంచి సమ్మె చేస్తున్నారు. నిన్న ఉగాది పూర్తి అయ్యింది.రేపు రంజాన్ పండుగ కూడా వచ్చేసింది.ఈ పండుగలు పర్వదినాల్లో చేతిలో డబ్బుల్లేవని ఆవేదన చెందారు. వేతనాలు, హక్కుల సాధన తదితర అంశాలపై ఈనెల 5 నుంచే ఆశ వర్కర్లు దశలవారీగా ఆందోళనలు చేస్తున్నారు. జిల్లాలోని మొత్తం 1465 మంది సమ్మెలోకి వెళ్లడంతో సేవలకు అంతరాయం కలుగుతోంది.

**-ఇవీ సేవలు..**

ఆశ వర్కర్లు నిత్యం విధుల్లోనే ఉంటున్నారు. గర్భిణులను గుర్తించడం, సంపూర్ణ వివరాలు నమోదు చేయించడం, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సురక్షిత ప్రసవాలు సాగేలా చూడడం వీరి ప్రధాన బాధ్యతలు.

గ్రామాల్లోని చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందేలా చూడడం, గర్భనిరోధక సాధనాల వినియోగం, కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించడం, జ్వరం, దగ్గు తదితర అంటువ్యాధుల లక్షణాలు ఉంటే గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించడం.

-చిన్న గాయాలు, విరేచనాలు వంటి అత్యవసర సమయాల్లో ప్రాథమిక చికిత్స అందించడం, ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం.

**-ఇవీ డిమాండ్లు...**

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.18వేలకు పెంచాలి .విధుల్లో మరణిస్తే కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, బీమా సౌకర్యం కల్పిస్తూ రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన ఆశ వర్కర్లకు ఇళ్లు మంజూరు చేయాలని, ఆశ వర్కర్లలో ఉన్నత విద్యార్హతలు గల వారిని గుర్తించి పదోన్నతి కల్పించాలని కోరుతున్నారు.

-ప్రభుత్వం స్పందించాలిః నిడమానూరు ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు -బారెడ్డి అనుషా రెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మా డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఆ మాట నిలబెట్టుకోవాలి. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, కుటుంబ అవసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. విధి నిర్వహణలో మాకు కనీస గుర్తింపు ఇవ్వాలి.

-సమ్మె విరమించంః- దీప్తి ఆశ వర్కర్ల సంఘం నేత, మార్లగడ్డక్యాంపు



రెండు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలి. జిల్లాలో ఇద్దరు ఆశ వర్కర్లు చనిపోయారు. వారికి వెంటనే బీమా సొమ్ము అందించాలి. వివిధ పథకాల సర్వేలకు సంబంధించిన ప్రత్యేక నిధులను తక్షణమే విడుదల చేయాలి.

**-అధికారుల దృష్టికి తీసుకెళ్తాః నల్లగొండ జిల్లా ఆశ వర్కర్ల సంఘం, అధ్యక్షురాలు మహేశ్వరి**

ఆశ వర్కర్ల సమ్మె సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేశాం. ప్రజలకు అసౌ కర్యం కలుగకుండా ఏఎన్ఎంల ద్వారా సేవలు అందిస్తున్నాం. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశాం. వివిధ పథకాల సర్వేలు సైతం నిరంతరం కొనసాగుతున్నాయి.

# వరికోత కష్టాలు...

**-గ్రామాల్లో వేధిస్తున్న కూలీల కొరత**

**- యంత్రాలకు పెరిగిన అద్దె**

**-సతమతమౌతున్న అన్నదాతలు**

**-గతంలో ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాల రాక**

**-వానాకాలం నుంచి తెలంగాణ రాష్ట్రం లో వేల సంఖ్యలో ట్రాక్ మిషిన్లు కోనుగోలు**

**-హర్వెస్టర్ (ట్రాక్) యంత్రాలకు గంటకు రూ.3వేల500 ధర**





నిడమానూరు,మార్చి20(ప్రజాజ్యోతి ):రాష్ట్రంలో యాసంగి(రబీ)లో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమైయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలీ ధరలు అధికంగా ఉండడటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు.. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు కోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద



రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో యాసంగి సీజన్ లో సుమారు వేల ఎకరాల్లో వరి పంట సాగైయింది. వరి పంటలు గత పక్షం రోజుల నుంచి కోతలు మొదలైయ్యాయి. కూలీల కొరత, పెరిగిన కూలీల ధరల కారణంగా రైతులు ఎక్కువగా హార్వెస్టర్లతోనే పంట కోయిస్తున్నారు. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలు పెంచేశారు. ప్రస్తుత సీజనులో వరి కోతకు గంటకు రూ.3 వేల నుంచి రూ.3,500 దాకా అద్దె వసూలు చేస్తున్నారు. గతేడాది యాసంగికాలంతో గంటకు రూ.1000 -1500దాక పెరిగిందని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు రూ.500 నుంచి రూ. 800 వరకు అడుగుతున్నారు. మనుషులతో వంటను కోయిస్తే కూలీ ఖర్చు పెరగడంతోపాటు ఎక్కువ సమయం పట్టే అవకాశముండటంతో రైతులు హార్వెస్టర్ ఆధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచకతప్పలేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు.

**-రాష్ట్రంలో 10వేలకు పైగానే హార్వెస్టర్లు..**

కోతలు దాదాపు ఒకే సమయంలో మొదలై సుమారు 20-35 రోజుల వరకు కొనసాగుతాయి. రైతులు ఒక్కసారిగా కోతలు ప్రారంభిస్తుండటంతో డిమాండ్ పెరిగి యంత్రాల కొరత నెలకొంటుంది. దీంతో కొందరు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి హార్వెస్టర్లను తెప్పిస్తూ అధిక ధరలకు అద్దెకు ఇస్తున్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని నిడమానూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి (సాగర్) పెద్దవూర గుర్రంపోడు, మాడ్గులపల్లి, మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మండలాలల్లో ప్రస్తుతం ప్రతిరోజూ 150 -200వరకు యంత్రాలతో వరి కోతలు సాగుతున్నాయి. వీటిలో 100-150మాత్రమే నల్లగొండ జిల్లాకు చెందినవి. మిగిలిన హార్వెస్టర్లు ఇతర రాష్ట్రాల నుంచి రప్పించినవి. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేలకు పైగా యంత్రాలు వరి పంటలు కోస్తున్నట్లు అంచనా వేశారు.

**-"సేవా కేంద్రం'పై పట్టింపేదీ..**

ఒక్కో హార్వెస్టరు ధర ధర రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుంది. వీటి కొనుగోలు సాధారణ రైతులకు భారమే. దీన్ని దృష్టిలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం.. గ్రామాల్లో 'యంత్రాల సేవా కేంద్రం ఏర్పాటు చేసి యంత్రాలను తక్కువ అద్దెకు ఇచ్చేలా చూడాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటవుతున్నా తెలంగాణలో మాత్రం వాటి గురించి.రాష్ట్ర వ్యవసాయ శాఖ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం యంత్రలక్ష్మి పథకాన్ని నిలిపేయడంతో రైతులకు రాయితీ యంత్రాలను ఇవ్వలేకపోతున్నామని వ్యవసాయ అధికారులు వ్యాఖ్యానించారు.

-ఒక ఎకరం కోతకు రూ.3వేల500.., రైతు, రఘుపతి కుమ్మరి గూడెం గ్రామం, నిడమానూరు

ఆరు ఎకరాల్లో వరి సాగు చేశా. హార్వెస్టరుకు ఎకరాకు రూ.3000-3500వేలు చొప్పున అద్దె చెల్లించి పంట కోయించాను. పొలంలో బురద ఉంటే వాటి 4వీల్ యంత్రాల యజమానులు ఎకరానికి రూ.3వేల నుంచి రూ.3500 వేల వరకు పైగా వసూలు చేస్తున్నారు. గతేడాది ఎకరా కోతకు రూ.2800 ఉండగా ఈ సంవత్సరం రూ.500 -1000వరకు అదనంగా పెంచారు. దీనికితోడు ధాన్యాన్ని ట్రాక్టరులో పొలం నుంచి ఇంటికి తరలించడానికి ఒక్కో ట్రిప్పునకు రూ.700 చొప్పున చెల్లించుస్తున్నాము. సాగు ఖర్చులు బాగా పెరిగినా ధాన్యం ధర మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర పెంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఇక నడవలేం అనుకున్నాం.. యశోద వైద్యులు క్లిష్టమైన వైద్యం అందించి నడిపించారు..!

**చికిత్స లో వి ఏ సి పాత్ర కీలకం**

**- బాధితులు ఆడావత్ భీక్యా, లక్ష్మారెడ్డి**

**రోబోటిక్ టెక్నాలజీతో అధునాతన వైద్యం యశోద సొంతం**

**- డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి**






**మిర్యాలగూడ, మార్చి 20,( ప్రజాజ్యోతి ):**

అనుకోని రోడ్డు ప్రమాదంలో కాళ్లు నుజ్జయిపోయాయి.. ఇక జీవితంలో నడవలేమని కుటుంబ సభ్యులు ఆశ వదులుకొని నిరాశ నిస్పృహలతో ఉన్న సమయంలో.. డాక్టర్ బాదం కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యశోద వైద్యులు అధునాతన శస్త్ర చికిత్సలు చేసి తమ ప్రాణాలు కాపాడటంతో పాటు మూడు నెలలు తిరగకుండానే యధావిధిగా నడిచేలా వైద్య సేవలు అందించారని బాధితులు ఆడావత్ బిక్య, కొనకళ్ళ లక్ష్మారెడ్డిలు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం స్వాగత్ గ్రాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రమాదం జరిగిన తీరు వైద్య సేవలపై వారు మాట్లాడారు. బైక్ పై వెళుతున్న తమకు వేరువేరుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో వాహనాలు ఢీకొని కాళ్లు ఛిద్రమైపోయాయన్నారు. యశోద ఆసుపత్రిలో చేరిన తమకు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్లిష్టమైన ఆపరేషన్లు చేసి తిరిగి కోలుకునేలా చేశారన్నారు. తమ చికిత్స విధానంలో వ్యాక్యూమ్ అసిస్టెంట్ క్లోజర్ ( వి ఏ సి ) కీలక పాత్ర పోషించిందని. అందువలనే త్వరగా రికవరీ అయ్యామన్నారు. జీవితాంతం డాక్టర్ కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతటి ప్రమాదం జరిగిన (గోల్డెన్ అవర్స్) 6 గంటలలోపు క్షతగాత్రున్ని ఆసుపత్రికి తీసుకు రాగలిగితే అధునాతన వైద్యంతో మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని అన్నారు. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని, రోబోటిక్, ఎండోస్కోపిక్ పద్ధతులతో అత్యంత ఖచ్చితత్వమైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. దీనివలన రోగులు వేగవంతంగా కోల్పోవడమే కాక దీర్ఘకాలిక ఫలితాలను పొందవచ్చు అన్నారు. మినిమల్లీ ఇన్వేసిస్ విధానం తో వృద్ధులు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేసే అవకాశం ఉంటుందన్నారు. ట్రామా కేర్ ను పునర్నిర్వచించేందుకు సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ లో అధునాతన లింబ్ సాల్వేజ్, రీ కన్స్ట్రక్షన్ కార్యక్రమాన్ని అందుబాటులో ఉంచామన్నారు. దీనివలన ఇష్టమైన అవయవాల పునర్నిర్మాణ ప్రక్రియను సులభతరంగా నిర్వహించవచ్చున్నారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి నెల ఒకటవ మరియు మూడవ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్ రాజు హాస్పిటల్ లో కిరణ్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పరమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు ఉన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):అమావాస్య తిథి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ



రీజియన్ 5 ఆర్సీ యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు.అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు.ఎన్నో వేల జన్మలకు గాని మానవ జన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు.అమావాస్య తిథి రోజున పితృ దేవతలకు పూజలు చేసి, వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు.ఉగాది పర్వదినం సందర్భంగా స్వర్ణ కంచి జువెలరీ అండ్ టెక్స్ టైల్స్ వారి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్ బిక్కుమల్ల కృష్ణ,సీనియర్ సిటిజన్ క్లబ్ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము, గుండా అశోక్, కందిబండ సూరయ్య దాత చందా వెంకన పాల్గొన్నారు.

# వరి పంటలు ఎండిన రైతులను ఆదుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 20, (ప్రజాజ్యోతి) : సాగునీరు లేక ఎండిన వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎకరాకు 40 వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం లచ్చుమ్మ గూడెం కొర్ర తండాలలో నీళ్లు లేక ఎండిపోతున్న వరి పంటలను శుక్రవారం సిపిఐ పార్టీ బృందం ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అప్పులు చేసి వరి పంటలు వేసామని పొట్ట దశలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు 40 వేల



చొప్పున పరిహారం చెల్లిస్తేనే రైతులకు కనీస పెట్టుబడులు వెళ్తాయని వివరించారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు చిలువేరు అంజయ్య ,కలకొండ సంజీవ, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పల్లె మల్లారెడ్డి, నల్లబెల్లి ముత్యాలు, నాయకులు కొప్పు సుధాకర్, దుబ్బాక కిషన్, ఎర్రోళ్ల లింగస్వామి, రావుల ప్రశాంత్, మారగోని నాగరాజు, ఈద మల్లయ్య, పాలకూరి లక్ష్మమ్మ, గండికోట లక్ష్మమ్మ, కొప్పు శివయ్య, బొడ్డు లింగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో మానవత్వం చాటిన చైర్‌పర్సన్ -- పక్షవాతం బాధితుడికి వీల్‌చైర్ అందజేత

**మోత్కూరు మార్చి 20 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు అరేగూడెం గ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. గత 7 సంవత్సరాలుగా పక్షవాతం బారినపడి మంచానికే పరిమితమైన సమాల రామస్వామి రెడ్డి పరిస్థితిని గమనించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య వెంటనే స్పందించారు. బాధితుని ఇబ్బందులను స్వయంగా చూసిన ఆమె, అతని దైనందిన జీవనాన్ని కొంతవరకు సులభతరం చేయాలనే ఉద్దేశంతో వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సహాయం ద్వారా రామస్వామి రెడ్డి కుటుంబ సభ్యుల్లో ఆనందం వ్యక్తమైంది. చైర్‌పర్సన్ చూపిన మానవత్వానికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, అవసరమైన వారికి ఎప్పటికప్పుడు సహాయం అందిస్తామని చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య తెలిపారు.



# డిసిసి కమిటీలో స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు

సంస్థాన్ నారాయణపురం,



మార్చి 20, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీలో కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేసినందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు బిర్లా ఐలయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులకు కత్తుల లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం లింగంవారి గూడెం గ్రామానికి చెందిన కత్తుల లక్ష్మయ్య మాట్లాడుతూ తాను 1998 లో విద్యా కమిటీ చైర్మన్గా పనిచేశానని, అటు తర్వాత సర్వేలు ఉమ్మడి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, ఎంపీటీసీగా, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షునిగా పనిచేసినట్టు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నందున గుర్తించి తనకు జిల్లా కాంగ్రెస్ కల్పించారని లక్ష్మయ్య వివరించారు.

# పచ్చదనం పెంపునకు ప్రాధాన్యతనివ్వాలి: నాగిరెడ్డి

చౌటుప్పల్, మార్చి 20 (ప్రజా జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంలో నర్సరీలు కీలక పాత్ర పోషించాలని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్లంబావి గ్రామంలోని నర్సరీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.



నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించి అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు పచ్చదనం అత్యవసరమని, ప్రతి గ్రామం హరితవనం కావాలంటే సమిష్టి కృషి అవసరమని తెలిపారు. నాణ్యమైన మొక్కలను పెంచి విస్తృతంగా నాటేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వీడాలని, పెంచిన ప్రతి మొక్క జీవించి నిలబడేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో భాగంగా పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చ లని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, ఎల్లంబావి సర్పంచ్ గంజి వనజ కృష్ణ,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా యామా సంతోష్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా యామా సంతోష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే,రాష్ట్ర అధ్యక్షులు సిమా నరేందర్,జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ సమక్షంలో ఈ నియామకం జరగడం చాలా సంతోషకరమని అన్నారు.నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంఘ ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.



# సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక దాడులు...

## - 18 సిలిండర్ల పట్టివేత

హాలియా,మార్చి20(ప్రజా జ్యోతి)

సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక అధికారులు శుక్రవారం హాలియా పట్టణంలోని హోటల్లు రెస్టారెంట్లు టీ స్టాల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బిర్యాని సెంటర్లు ఇతర వాణిజ్య దుకాణాలపై ప్రత్యేక దాడులు చేసి వివిధ కంపెనీలకు చెందిన 18 సిలిండర్లను పట్టుకున్నట్లు నల్లగొండ జిల్లా సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారి టి.వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా సివిల్ సప్లై అధికారి టి వెంకటేష్,ఎండి ముక్తార్,ఎవి దీపక్ కుమార్,ఎస్ వి ముబీన్ఉల్లా,సైదులు,రవీందర్ రెడ్డి తదితరుల బృందం హాలియా పట్టణంలోని పలు హోటళ్లతో పాటు రెస్టారెంట్లు టీ స్టాల్స్ బిర్యానీ సెంటర్లు ఇతర సముదాయాలలో దాడులు చేయగా గృహ అవసరాలకు వినియోగించే 18 గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో వాటిని స్వాధీనం చేసుకుని ఇండియన్ గ్యాస్ గోదాముకు తరలించినట్లు తెలిపారు.వాణిజ్య అవసరాల కోసం గృహ అవసరాల సిలిండర్లు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అట్టి



వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్యాస్ కొరత ఉండడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులను చేసినట్లు చెప్పారు. దాడులు ఇకనుంచి నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా గ్రామ ముస్లింలకు సేమియా పంపిణీ

చిలుకూరు మార్చి 20:( ప్రజా జ్యోతి )

మండలం లోని నారాయణపురం గ్రామంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం సేమియా (శీర్ ఖుర్మా)ను పంపిణీ చేస్తూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. నెల రోజులు ఉపవాస దీక్ష అనంతరం వచ్చే ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా మసీదు వద్ద ప్రత్యేకంగా సేమియాను తయారు చేసి పంపిణీ చేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. మత భేదాలు లేకుండా అందరికీ సేమియా పంచడం ద్వారా సమాజంలో ఐక్యత స్నేహభావం పెంపొందుతుంది. మిత్రులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగ



జరుపుకుంటున్నారు రంజాన్ పండుగ సందర్భంగా జరుగుతున్న ఈ సేమియా పంపిణీ కార్యక్రమం ఆత్మీయత మత సామరస్యానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని ఈ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నిలపాలని ఆ అల్లాహ్ ను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.


# పేదల గుడిసెల్లో ఇందిరమ్మ వెలుగులు...

## - ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,మార్చి20(ప్రజా జ్యోతి)

పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యులు బంధువులు స్థానికుల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా గురువారం గృహప్రవేశం చేశారు.హాలియా పురపాలికలో ఉగాది పర్వదినం సందర్భంగా 45 ఇళ్లు లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇళ్ళ ప్రారంభోత్సవం చేశారు.తమ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ఇళ్ల లబ్ధిదారుల దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదోడి ఇంటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా ముఖ్యమంత్రి ప్రణాళికతో ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా ఒక్క ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినక ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్, మహమ్మద్ గౌహార్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు, దేపావత్ ప్రసాద్ బాబు,కౌన్సిలర్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్,హౌసింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# గట్టు ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు

**రామన్నపేట అక్టోబర్ 20 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామపంచాయతీ సిబ్బంది గట్టు ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు గారు మృతదేవానికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ జనం పెల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ 9 వ వార్డు మెంబర్ నక్క రాములు 10 వార్డ్ మెంబర్ నల్ల సైదులు నాయకులు చొప్పరి లింగయ్య బీరం రాంరెడ్డి వంగాల నవీన్ ఎరబోయిన సత్తయ్య రేముడాల వెంకన్న గట్టు శేఖర్ వంగాల సాయి మేడబోయిన



శ్రవణ్ బాతుకు అంజయ్య అక్కెనపల్లి యాదయ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ హామీలు నెరవేర్చాలి

**మండల తాసిల్దార్ కు బిజెపి వినతిపత్రం**

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ డిమాండ్**

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 20, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి మండల అధ్యక్షుడు డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సురవి రాజ్ గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. యువతకు నిరుద్యోగ భృతి జాబు క్యాలెండర్ వృద్ధాప్య పింఛన్ల పెంపు కళ్యాణ లక్ష్మి పెంపు రైతు భరోసా తో పాటు 420 హామీలను ఇచ్చిందన్నారు. ఈ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందడం జరిగిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం అప్పులలో చిక్కుకున్నదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కాంగ్రెస్




కార్యకర్తల జోక్యం ఉండరాదని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకుడు వంగరి రఘు, మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్, ఉపాధ్యక్షుడు వెలిజాల శ్రీను, నాయకులు గోధుమ గడ్డ జంగారెడ్డి, లింగారెడ్డి, కరెంటు శంకర్, గంజి సునీల్, బొద్దుల సాంబశివరావు, చిలువేరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**నల్గొండ మార్చి 20 (ప్రజా జ్యోతి)**

మాజీ మున్సిపల్ చైర్మన్ పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఈరోజు ఘనంగా నిర్వహించారు.



నల్గొండలోని ఆయన నివాసంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి పుల్లెంల వెంకట్ నారాయణ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కార్పొరేటర్ ఏదుల్ల శ్రీధర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎంపీపీ సత్యం, మధుసూదన్ రెడ్డి,రేగట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్డు పై ఫ్లెక్సీలు నిషేధం

**చండూరు 20 మార్చి (ప్రజా జ్యోతి)**

చండూరు మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు డివైడర్ కు రెండువైపులా మరియు డివైడర్ మధ్యలో ఎటువంటి ఫ్లెక్సీలను పెట్టకూడదని మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. మెయిన్ రోడ్డు వెంట, డివైడర్ పైన, యు టర్నింగ్ లలో, రోడ్డు మలుపులలో ఫ్లెక్సీలు పెట్టడం వల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయని మున్సిపాలిటీ పాలకవర్గానికి ప్రజలు ఫిర్యాదు చేయడం వలన మున్సిపాలిటీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకున్నది . మెయిన్ రోడ్డు వెంట వున్న డ్రైనేజీ బయటి భాగంలో మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని, మెయిన్ రోడ్ లో మరియు డివైడర్లలో ఎటువంటి ఫ్లెక్సీలు పెట్టరాదని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసుల, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఫ్లెక్సీలు పెట్టినట్లయితే ఫ్లెక్సీ షాప్ ల యాజమాన్యాలపై, ఫ్లెక్సీలు చేయించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్ర శేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదిరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




# కరువు తీరాలంటే శివన్న గూడెం ప్రాజెక్టు, రాచకొండ లిఫ్ట్ పూర్తిచేయాలి

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో వరి పంటలు ఉండిపోకుండా ఉండాలంటే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు జి శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురవడంతో వరి పంటలను వేసుకున్నారని తెలిపారు. కానీ అంట పూర్తిగా పండగ ముందే భూగర్భ జలాలు అడుగంటి వరి పంటలన్నీ ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కరువు పీడిత పరిస్థితులు మారాలంటే శివన్న గూడెం ప్రాజెక్టు పూర్తి చేయాలని అటు నుంచి రాచకొండ లిఫ్ట్ ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి సాగునీటిని అందిస్తేనే రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఏదుల రిజర్వాయర్ నుంచి 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ ప్రాంతానికి సాగునీరు వచ్చే అవకాశం లేదని శ్రీనివాసచారి వివరించారు. ప్రభుత్వం వెంటనే కల్పించుకొని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.



# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**బిజెపి రాష్ట్ర నాయకులు సిహెచ్. శ్రీనివాస్**

**రామన్నపేట మార్చి 20 ప్రజా జ్యోతి**



ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ ను పురస్కరించుకొని ముస్లిం సోదర, సోదరీమణులకు, ముస్లిం కుటుంబాలకు బిజెపి రాష్ట్ర నాయకులు చిన్న పాక శ్రీనివాస్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రంజాన్ పండుగ నేపథ్యంలో ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ

అల్లాహ్ కరుణ ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ రంజాన్ ముబారక్ తెలిపారు. నియమ నిబంధనలతో ముస్లిం సోదరులు చేసిన రంజాన్ ఉపవాస దీక్షలు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలని అల్లాహ్ ను తాను సైతం ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది మృతి, ఆర్థిక సాయం అందజేత

రామన్నపేట మార్చి 20 ప్రజా జ్యోతి
మండలంలోని జనం పెల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది గట్టు ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య, బండ ఉపేందర్ రెడ్డి,బండ సంతోష్ రెడ్డి,వంగాల చంద్రయ్య,బాబు,కృష్ణ తదితరులు ఉన్నారు.



# ద్వారకుంటలో వైభవంగా "రామ హరే శ్రీరామ హరే" గీతావిష్కరణ

**- భక్తిభావం యువతలో మార్పు తెస్తుంది:**

**- మున్సిపల్ కౌన్సిలర్ల ఉద్ఘాటన**

**- ఎన్ఎస్వీ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదలైన కొక్కు సురేష్ భక్తి గీతం**

కోదాడ రూరల్,మార్చి 20( ప్రజా జ్యోతి ) శ్రీరామనవమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ద్వారకుంట గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామానికి చెందిన యువ రచయిత, కళాకారుడు కొక్కు సురేష్ అత్యంత భక్తిశ్రద్ధలతో రచించిన 'రామ హరే శ్రీరామ హరే' గీతావిష్కరణ కార్యక్రమం శుక్రవారం స్థానిక శ్రీ రామాలయంలో కన్నులపండువగా జరిగింది. ఎన్ఎస్వీ యూట్యూబ్ ఛానల్ వేదికగా రూపొందించిన ఈ పాటను కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, ఆలయ ధర్మకర్త రంగనాయకమ్మ మరియు గ్రామ పెద్దలు కలిసి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ,నేటి ఆధునిక కాలంలో యువత పెడదోవ పట్టకుండా ఉండాలంటే ఆధ్యాత్మిక మార్గం ఎంతో అవసరమన్నారు. సురేష్ వంటి యువకులు భక్తి గీతాల ద్వారా రామ నామ స్మరణను జన బాహుళ్యంలోకి తీసుకెళ్లడం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి పాటలు వినడం వల్ల మనసు ప్రశాంతత పొందుతుందని, యువతలో సానుకూల దృక్పథం పెరుగుతుందని పేర్కొన్నారు.

**స్థానిక కళాకారులకు ప్రోత్సాహం అవసరం:**



గ్రామ స్థాయి నుంచి ఎదిగే కళాకారులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని అతిథులు పిలుపునిచ్చారు. సురేష్ తన ప్రతిభతో భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్య గీతాలను, భక్తి పాటలను రూపొందించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాట రూపకల్పనలో పాలుపంచుకున్న సాంకేతిక బృందాన్ని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పెటిక హాస్టల్ అధ్యక్షులు డాక్టర్ హెచ్ఆర్ రాజేష్, గ్రామ ప్రముఖులు శ్రీరాం భద్రయ్య, ముంద్రా అప్పారావు, బండ్ల యాదయ్య, గద్దల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, వెంకటరామయ్య, పత్తిపాక శ్రీను, కన్న రామకృష్ణ, శివయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకను గ్రామస్తులు పెద్ద ఎత్తున తిలకించి సురేష్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

# వార్షిక బడ్జెట్ సమావేశంను నిర్వహించిన చండూరు మున్సిపాలిటీ

**చండూరు మార్చి 20(ప్రజా జ్యోతి)**

చండూరు పురపాలక సంఘం చండూరు కార్యాలయములోని కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ పై సమావేశం శుక్రవారం నాడు జరిగినది. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మునిసిపాలిటి ఆదాయం మెరుగు పర్చుతూ, పారిశుధ్యం పనులు, ప్రజల సౌకర్యాలు మరియు నీటి సమస్యలు దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపోందించడం జరిగిందన్నారు. మునిసిపల్ కమీషనర్ ఎల్ మల్లేశం మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలు 2026-27 లో పోరుగు సేవల ఉద్యోగుల జీతాలు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సంతల అభివృద్ధి, వివిధ వార్డులలో అభివృద్ధి పనులు మరియు 10% నిధులను హరితహారం (గ్రీన్ బడ్జెట్) పనులకు కేటాయించడం జరిగింది. 2026-27 సం,,నికి అంచనా సాధారణ ఆదాయం రూ.2.91 కోట్లు మరియు సాధారణ వ్యయం రూ. 2.88 కోట్లుగా ప్రవేశాపెట్టడమైంది. 2025-26 ఆర్థిక సం,,కు సవరించిన బడ్జెట్ మరియు 2026-27 ఆర్థిక సం,,కు బడ్జెట్ అంచనాలు పరిశీలించి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ఇట్టి కార్యక్రములో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, భుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, మేనేజర్ అరుణ కుమారి, సీనియర్ అకౌంటెంట్ శృతి రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో మోటర్ పాత విడి భాగాలు వేలం



**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నల్గొండ మార్చి 20 (ప్రజా జ్యోతి)**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన, ఉపయోగించకుండా కాలం చెల్లిన పోలీస్ వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్ మరియు ఇతర ఇనుప విడి భాగాలపై వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈ వేలం కార్యక్రమం తేదీ 25-03-2026 బుధవారం ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది అని అన్నారు. వేలంలో పోలీస్ వాహనాలకు సంబంధించిన వివిధ రకాల పాత టైర్లు, ఆయిల్, పాత బ్యాటరీలు,స్పేర్ పార్ట్స్ తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. ఈవేలంలో పాల్గొనదలచిన వారు పేర్కొన్న తేదీన ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయానికి హాజరై వేలంలో పాల్గొనగలరు ఎస్పి తెలిపారు.

వేలం పూర్తి వివరాల కోసం..

మోటర్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సూరపు నాయుడుని సంప్రదించవచ్చు

ఫోన్ నంబర్: 8712670170

# ఓటరు జాబితా పై అఖిలపక్ష సమావేశం

**చిట్యాల మార్చి 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ బి. విజయ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో లోపాలను సరిదిద్దేందుకు ప్రతి రాజకీయ పార్టీ తమ తరపున ఒక ప్రతినిధిని నియమించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఓట్ల పరిశీలన పారదర్శకంగా జరగాలంటే పార్టీల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, నాయకులు నర్రా మోహన్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య, పొన్నం లక్ష్మయ్య చికిలంమెట్ల అశోక్, గుండాల నరేష్, గ్యార మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు, ప్రార్థనలు,దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా, మత సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 (ప్రజాజ్యోతి):రంజాన్ పండుగ సందర్భంగా ఆర్ట్స్ అసోసియేషన్ తరుపున కలీం ఆర్ట్స్ వారికి ఆ సంఘ నాయకులు మన్సూర్, ఖాదీర్ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల నగదుతో పాటు రంజాన్ తోఫాను ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ముస్లిం అయినా కలీంకు తమ సంఘం నుండి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. తన విధి నిర్వహణలో దెబ్బలు తగిలి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న కలీం రంజాన్ పండుగను తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, పవన్, శ్రీను, భవాని, సతీష్, మనో, సత్తి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలే.. సతీష్ కుమార్ శర్మ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):కొత్త తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలు కలుగుతాయని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర త్రిశక్తి సహిత అయ్యప్ప, ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ అన్నారు.గురువారం రాత్రి ఉగాది పర్వదినం



శ్రీ పరాభావ నామ సంవత్సరం సందర్భంగా ఆ దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది దేశంలో గ్రహణాలు లేవని తెలిపారు.పాల ధరలు పెరుగుతాయని అన్నారు.తెల్ల పంటలు, నూనె పంటలు బాగా లాభిస్తాయని అన్నారు. ఆక్వా పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.సెప్టెంబర్ తర్వాత దేశంలో కొంత ఇబ్బందులు తలెత్తిన వాటిని ఎదుర్కొని దేశం అజేయంగా నిలబడుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు తక్కువని,అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపారు.పాలకులు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తారని అన్నారు.ఏడాది రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా పుంజుకుంటుందని అన్నారు. ఈ ఏడాది యమునా నది పుష్కరాలు ఉంటాయని తెలిపారు. సనాతన ధర్మం, ఆధ్యాత్మిక భావం ప్రజల్లో పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, అనంతల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్,శ్రీను, యుగంధర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాలు,నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.రంజాన్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆనందంగా సామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు.సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని ఆకాంక్షించారు.



# సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 (ప్రజాజ్యోతి):సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారులో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రమూర్తి శంకరమూర్తి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు.పట్టణంలో బొడ్రాయి పునర్ ప్రతిష్ట కొరకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. 74 సంవత్సరాలుగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.షఫీ ఉల్లా, కౌన్సిలర్లు గండూరి రమేష్, వల్దాస్ లక్ష్మీ శ్రీనివాస్, పోలబోయిన నర్సయ్య యాదవ్, వెంపటి సురేష్, మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్, మొరిశెట్టి శ్రీనివాస్, వీరవెల్లి రామ్మూర్తి, ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, సోమ సుమన్, రాచకొండ శ్రీనివాస్, శీలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేళ ముస్లిం సోదరులకు సాయం

**ఎర్రవరం గ్రామంలో 75 నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ**

**పండుగ పూట ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వే నా లక్ష్యం:**

**ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్**

**కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం:**

**సర్పంచ్ రావుల భవాని**

**కోదాడ రూరల్, మార్చి 20( ప్రజాజ్యోతి) :**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ముస్లిం సోదరుల పట్ల ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషాబోయిన భాస్కర్ తన ఉదారతను చాటుకున్నారు. పండుగ పూట ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్క పేద కుటుంబం పండుగ సంబరాలకు దూరం కాకూడదనే ఉన్నత సంకల్పంతో శుక్రవారం గ్రామంలోని 75 నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆయన తన సొంత ఖర్చులతో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది.ఈ సందర్భంగా భాషాబోయిన భాస్కర్ మాట్లాడుతూ,రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాజకీయ పదవుల కంటే ప్రజలకు సేవ చేయడంలోనే నాకు అసలైన తృప్తి లభిస్తుంది. పండుగ పూట ప్రతి ఇంటిలోనూ సంబరాలు జరగాలి, ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదు. పేదవాడి ముఖంలో చూసే ఆనందమే నాకు నిజమైన పండుగ అని ఆయన భావోద్వేగంతో పలికారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, వారందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామస్థాయి నుంచి ఎదిగిన తనకు సామాన్యుల కష్టాలు తెలుసని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని భాస్కర్ స్పష్టం చేశారు. కేవలం పండుగలకే కాకుండా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడతానని భరోసా ఇచ్చారు.

## సేవా దృక్పథం కలిగిన నాయకుడు:

గ్రామ సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భాషాబోయిన భాస్కర్ రాజకీయాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఇటువంటి ఉదార స్వభావం కలిగిన నాయకులు ఉండటం గ్రామ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. నిత్యవసర వస్తువుల కిట్లను అందుకున్న ముస్లిం సోదరులు భాస్కర్ ని దీవిస్తూ, తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లుతో పాటు గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, నెట్టెం నాగేంద్ర, సయ్యద్ మస్తాన్, లతీఫ్, నాగుల్ మీరా, ఉద్దండు, రష్యన్ వలి, వార్డు సభ్యులు మరియు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్



మునగాల మార్చి 20 ప్రజా జ్యోతి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రమేష్ దీని దయాళ్ తెలిపారు, శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గోడ పత్రిక ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025 -26 క్రింద మూడు రకాల యూనిట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు ఎలక్ట్రికల్ టు వీలర్, ఎలక్ట్రికల్ త్రీ వీలర్, సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, యూనిట్లకు ఆన్లైన్ ద్వారా వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు, ఈనెల 24వ తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు, ఆన్లైన్ దరఖాస్తు చేసిన తర్వాత ఆన్లైన్ కాపీ సంబంధిత పత్రాలు జిరాక్స్ ఎస్సీ కార్పొరేషన్ కలెక్టరేట్ కార్యాలయం సూర్యాపేట నందు అందజేయాల్సిందిగా కోరారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల మార్చి 20 ప్రజా జ్యోతి

పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రులను కోరారు శుక్రవారం పత్రిక ప్రకటన ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు ముగిసిపోయాయని హై స్కూల్ విద్యార్థులకు ఒంటిపుటబడులు నడుస్తున్నందున విద్యార్థులు కాలవలలో చెరువులకు బావులలో కు వెళ్ళకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు దేనన్నారు సరదాల కోసం ఈతకు వెళ్లి ఈత రాకున్నా ప్రమాదవశాత్తు కాలువలోకి వెళ్లి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవద్దన్నారు మైనర్లకు పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు త్రిబుల్ రైడింగ్ తో మితిమీరిన వేగంతో రీల్స్ కోసం వెళ్లి ప్రమాదాలకు బారిన పడవద్దని కుటుంబాలకు గుండె కోత మిగిల్చవద్దన్నారు గంజాయి మత్తు పదార్థాలకు మద్యానికి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు మత్తు కోసం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమవుతుందని ఉన్న ఒక జీవితం లో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజానికి మేలు జరిగే విధంగా ఉన్నతమైన విద్యను అభ్యసించి మంచి పేరు తీసుకుని రావాలని ఉద్యోగాలు చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకుఆయన విద్యార్థులకు పిలుపు ఇచ్చారు



# దేశాభివృద్ధిలో జనాభా లెక్కలు కీలకం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 (ప్రజాజ్యోతి):2027 జనాభా లెక్కలు దేశ అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు కీలకమని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. అధికారులు పూర్తి అవగాహనతో క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జిల్లాలో జనాభా గణన 2027ను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల,మున్సిపల్ స్థాయి సెక్షన్ క్లర్క్ లు, టెక్నికల్ అసిస్టెంట్లకు మార్చి 20, 22, 23 తేదీలలో మూడు రోజుల పాటు ఇళ్ల జాబితా, గృహ గణన శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టరేట్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన నిర్వహణకు అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు.మొదటి దశగా ఇళ్ల జాబితా గృహ గణన 2026 మే 11 నుంచి జూన్ 9 వరకు, రెండో దశగా జనాభా గణన 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారని తెలిపారు.2027 మార్చి 1ని రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు.జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈసారి జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్ లు , వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపడతారని, ప్రజలు స్వయంగా తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు.మొదటి దశలో ఇళ్ల జాబితా,గృహ గణన సందర్భంగా ఇంటి నిర్మాణం, పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు,తాగునీరు, మురుగు పారుదల, మరుగుదొడ్లు, వంటగది వంటి సౌకర్యాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 34 ప్రశ్నలపై ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, సీపీఓ కిషన్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.జనాభా గణాంక అధికారి రవీంద్ర నాయక్ మండలాల వారీగా గణన బ్లాకుల విభజన, గణన విధానంపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి వి.రామారావు, ఉప గణాంక అధికారి ఎం.రాజేష్, బి.కోటేశ్వరరావు, పర్యవేక్షకులు దున్న శ్యామ్, మండల ప్రణాళికా గణాంక అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మునగాల మార్చి 20 ప్రజా జ్యోతి

మునగాల మండల పరిధిలోని కొత్త ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు.చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఉప సర్పంచ్ నర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం వీరస్వామి, ఉపాధ్యాయులు జూకూరి వెంకటేశ్వర్లు,సత్తూరి భిక్షం, శ్రీరాం నాగార్జున,నాగలక్ష్మి, డి.వెంకన్న,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి.. ముగ్గురిపై కేసు నమోదు



హాలియా,మార్చి20(ప్రజా జ్యోతి) పేకాట స్థావరం పోలీసులు దాడి చేసి.. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఘటన హాలియా పట్టణంలో చోటు చేసుకుంది.ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం హాలియా పట్టణంలో సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందికి ఎస్ సి కాలనీ సమీపంలో కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా చెట్ల మాటన గుమికూడి ఉండటం గమనించారు.వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి తనిఖీ చేయగా సులభంగా డబ్బుల సంపాదనకు అలవాటు పడి ఆరుగురు వ్యక్తులు అందరి బాహర్ ఆడుతున్నట్లు గుర్తించారు.పోలీసులను గమనించిన వెంటనే ముగ్గురు వ్యక్తులు సంఘటన స్థలము నుంచి పారిపోయారు. మిగిలిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2760 నగదు 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ వెల్లడించారు.అరెస్ట్ అయిన వారిలో పొట్టెపాక ఏసు,ఆదిమల్ల రమేష్,షేక్ జాఫర్ లను అరెస్టు చేసి లోతైన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.ఇది గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ తెలిపారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన

గరిడేపల్లి,మార్చి 20(ప్రజా జ్యోతి):

మండలంలోని రాయని గూడెం గ్రామ శివారులో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని సూర్యాపేట ఎస్ ఈ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మండలంలోని రాయినిగూడెం ముత్యాల నగర్, కల్మల్పల్లి,సర్వారం,కాచవారి గూడెం,లింగగిరి గ్రామాల్లో తీవ్రంగా ఉన్నలో వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాయినిగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు.సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చి,రైతులు, గృహ వినియోగదారులకు ఊరట లభిస్తుందన్నారు.ఆయన వెంట సర్పంచ్ గుండు రామాంజిగౌడ్, ఏఈ గన్న సాయి కృష్ణ, పంచాయతీ సెక్రటరీ సునీత, ఏఎల్ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.



# కనపడుటలేదు

**కుమారుడు రూమ్ వద్ద నుండి బస్టాండ్ కి వెళ్లి మిస్సింగ్**

నల్గొండ మార్చి 20 (ప్రజా జ్యోతి)


నల్గొండ నుండి నందిగామ కు వెళ్తానని ఒక మహిళ తప్పిపోయినట్లు టౌన్ ఎస్ఐ సైదులు తెలిపారు. ఈ ఘటన నల్గొండ పట్టణ టూ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. నల్గొండ టూ టౌన్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ ఫోటోలో కనిపించే మహిళ బోధ వెంకటరామ ,భర్త వెంకటేశ్వరరావు, వయస్సు 45 కులం యాదవ్స్ వ్యవసాయం కూలీ గ్రామం నందిగామ నిన్న అనగా 19/03/2026 రోజున అన్సారీ కాలనీ తన కుమారుడు రూమ్ వద్ద నుండి నల్గొండ నుండి నందిగామ కు వెళ్తానని బస్టాండ్ కి వెళ్లి బస్సు ఎక్కుతానని అని చెప్పి రూమ్ వద్దనుండి వెళ్లింది ఆమె నందిగామకు చేరుకోలేదు ఆమె వద్ద ఫోన్ కూడా లేదు అని ఎవరికైనా కనబడితే నల్గొండ టు టౌన్ ఎస్సై సైదులు 8712670176 కి సమాచారం ఇవ్వగలరు అని కోరారు



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ మార్చి 20 (ప్రజా జ్యోతి)**

రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గత 30 రోజుల పాటు ముస్లింలు కఠోర దీక్షలు, ప్రార్థనలు చేశారని పేర్కొన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ పర్వదినం అని తెలిపారు. ఈ సందర్భంగా అల్లా వారందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అల్లా ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగను కుటుంబ సభ్యులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారి సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.




# ముస్లిం సోదరులకు 'ఈద్ ముబారక్' తెలిపిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**క్రమశిక్షణ, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ:**

**మత సామరస్యానికి నిలయం మున్సిపల్ చైర్మన్ ఎర్నేని**

**ఈద్గాల వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు:**

**కోదాడ రూరల్, మార్చి 20 (ప్రజాజ్యోతి) :**



పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని కోదాడ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మరియు వైస్ చైర్మన్ మల్లేశ్వరి రెడ్డి ఘనంగా రంజాన్ శుభాకాంక్షలు,ఈద్ ముబారక్ తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, క్రమశిక్షణతో అల్లాహ్ అనుగ్రహం పొందిన ముస్లిం సోదరులందరికీ ఈ పండుగ సుఖసంతోషాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. పేదలకు తోడ్పడాలనే 'జకాత్' సందేశం సమాజానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. గంగా-జమునా తహజీబ్‌కు నిలయమైన మన ప్రాంతంలో హిందూ-ముస్లింలు సోదరభావంతో మెలగడం మన సంస్కృతికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ,రంజాన్ పర్వదినం వేళ పట్టణంలోని ప్రధాన ఈద్గాలు మరియు మసీదుల వద్ద ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా మరియు విద్యుత్ దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. వైస్ చైర్మన్ మల్లేశ్వరి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ పండుగ అందరి ఇళ్లలో ఆనందాన్ని నింపాలని కోరుకున్నారు.పండుగ వేళ ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ముస్లిం సోదరులు ప్రశాంతంగా ప్రార్థనలు చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో కోదాడ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అందరికీ 'ఈద్ ముబారక్' తెలుపుతూ పండుగను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# ముస్లిం సోదరులకు మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

**హాలియా,మార్చి20(ప్రజా జ్యోతి)**

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు,బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు,క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు,జకాత్,ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గుర్తు చేశారు.పట్టణమంతా సుభిక్షంగా ఉండాలని,ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఆకాంక్షించారు.



# తెలంగాణ ఇందిరమ్మ శాసనసభ విప్ గా ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట మార్చి 20 ప్రజా జ్యోతి**

శాసనసభ్యులు వేముల వీరేశం ని నిన్న తెలంగాణ ఇందిరమ్మ ప్రభుత్వం శాసనసభ విప్ గా నియమితులైనా సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రామన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి , సీనియర్ నాయకులు పూస బాలకిషన్ గంగుల కృష్ణ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

